# కవిత క్షేమంగా స్వదేవం చేరుకుంది

- మంత్రి రాంప్రసాద్‌రెడ్డి వెల్లడి

రాయచోటి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:



జీవనోపాధి నిమిత్తం కువైట్ వెళ్లి కష్టాలు పడుతున్న తిరుపతి కవిత అనే మహిళ క్షేమంగా ఇండియా చేరుకుందని విజయవాడ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి కార్యాలయం నుంచి శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. శనివారం రాత్రి కువైట్‌లో విమానం ఎక్కిన కవిత ఆదివారం ఉదయం 7 గంటలకు చెన్నైలో దిగారని, అక్కడి నుంచి స్వగ్రామానికి చేరుకుంటారని మంత్రి కార్యాలయం వెల్లడించింది. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం తమ లక్ష్యమని ఆయన వివరించారు. స్వదేశం నుంచి విదేశాలకు జీవనోపాధి కోసం పోయి అక్కడ ఇబ్బందులు పడుతున్న వారు ఎవరైనా ఉన్న తమకు సమాచారం ఇచ్చినట్లయితే తమ వంతు సహాయంగా వారిని స్వదేశానికి తీసుకొచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు వెల్లడించారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 16 సెప్టెంబర్ 2024


## సెప్టెంబరు 16వ తేదీ మంత్రి మండిపల్లి పర్యటన

రాయచోటి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:



సెప్టెంబరు 16వ తేదీ లక్కిరెడ్డిపల్లెలోని వేంపల్లె రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన టీడీపీ కార్యాలయాన్ని సోమవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రారంభించడం జరుగుతుంది. అదే రోజు మధ్యాహ్నం 4 గంటలకు ఓబులవారిపల్లె మండలం ఆర్ఆర్ 5 లేఅవుట్ నందు మంగంపేట ముంపు బాధితులకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మంత్రి రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.



పాతరాయచోటిలో వినాయక విగ్రహం వద్ద పూజలో పాల్గొన్న టిడిపి నేత ప్రసాద్‌బాబు

## ఇసుక పంపిణీని నియమ నిబంధనల మేరకు

# పారదర్శకంగా పంపిణీ చేయాలి

కడప, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



ఇసుక పంపిణీని నియమ నిబంధనల మేరకు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా సెప్టెంబర్ 19 నుండి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ అధికారులకు ఆదేశించారు. ఆదివారం సాయంత్రం ఆన్‌లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవడానికి సన్నద్ధత కోసం మరి ఇతర అంశాలపై రాష్ట్ర మైన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్‌కుమార్ మీనా, కమిషనర్ మరియు డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశనికి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, డిఆర్ఓ గంగాధర్‌గౌడ్‌లు సంబంధిత అధికారులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైన్స్ ప్రిన్సిపల్ సక్రటరీ ముఖేష్‌కుమార్‌మీనా, కమిషనర్ మరియు డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఇసుక పంపిణీ విధానాన్ని నియమ నిబంధథల మేరకు సజావుగా పారదర్శకంగా పంపిణీ చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్సు ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇసుక పంపిణీ విధానం సజావుగా పారదర్శకంగా జరిగేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుకను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా బుక్ చేసుకునేందుకు సన్నద్ధం కావాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఈ నెల 19వతేది నుండి ఆన్‌లైన్‌పోర్ట్ ద్వారా వినియోగదారుడు ఇసుకను పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఇసుకను ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకుని ఇంటి వద్దకే ఇసుక అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ ఇసుక పంపిణీ ద్వారానే ఇంటి వద్దకు అంటే సాధ్యమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ సాండ్ మేనేజ్‌మెంట్ సిస్టిం ద్వారానే ప్రజలు ఇసుకను ఇంటి వద్దకే తీసుకోచ్చునని అన్నారు. సెల్‌ఫోన్ ద్వారానే ఇసుకను బుక్ చేసుకోవచ్చున్నారు. వినియోగదారులు ఇసుకను ఎలా బుక్ చేసుకోవాలా అన్న విషయంపై ఈ నెల 17న సంబంధిత సచివాలయాల సిబ్బందికి శిక్షన ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇసుక పంపినీలో ఎలాంటి జాప్యం పొరపాటుకు తావివ్వకుండా పారదర్శకంగా ఇసుక పంపిణీ జరగాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ శివశంకర్, జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, డిఆర్ఓ గంగాధర్‌గౌడ్‌లతో పాటు మైన్స్ అధికారులు విమలమ్మ, డిఆర్‌డిఎ పిడి ఆనంద్‌నాయక్ కడప ఆర్డిఓ వెంకటపతి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇక సెలవయ్యా.. గణపయ్యా

: 9 రోజుల పాటు వైభవంగా వినాయకునికి ప్రత్యేక పూజలు

:వైభవంగా వినాయకుని నిమజ్జన కార్యక్రమం





బద్వేలు అర్బన్, సెప్టెంబర్ 15( ప్రభాతవార్త):

వినాయక చవితిని పురస్కరించుకుని పట్టణంలోని నాలుగురోడ్ల కూడలిలో ఆర్యవైశ్యవర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి గత 9 రోజులుగా వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. ఆదివారం స్వామివారి నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వినాయకుని వద్ద 9 రోజుల పాటు ఉంచిన లడ్డు ప్రసాదం, చెరకు గడలతోపాటు పలు రకాల ప్రసాదాలను పలువురు దక్కించుకున్నారు. అనంతరం వినాయకుని నిమజ్జనం వెంట రకరకాల రంగులు చల్లుతూ ,బాణసంచా కాలుస్తూ, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల మధ్య నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి వద్ద ఉంచిన లడ్డూ ప్రసాదాన్ని జయసిల్క్ యజమాని జయకుమార్ రూ.65వేలతో దక్కించుకోగా స్వామివారి వద్ద ఉంచిన పలురకాల సామాగ్రిని పలువురు దక్కించుకున్నారు. ఉత్సవ కమిటి సభ్యులు కేవి.సుబ్బారావు, మేడా శేఖర్, సగళా సురేష్‌బాబు, దరిశా సుమన్, ముచ్చర్ల ప్రవీణ్, వైభవ్ ప్రసాద్, రవికుమార్, మస్తాన్‌రాజ ,సముద్రాల విశ్వేశ్వరరావు, సత్యం, మెడికల్ స్టోర్ రాజా, సుదర్శన్, వినోద్‌తో పాటు పలువురు కమిటి సభ్యులు పాల్గొని వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని కన్నుల పండువుగా నిర్వహించారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేధిక 17కు వాయిదా

కడప క్రైం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:

సోమవారం 16వ తేదీ మిలాద్ ఉన్ నబీ (ప్రభుత్వ సెలవు దినం) పండగ అయినందున జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని 17 మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావునా అర్జీదారులు జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిస్కార వేదిక కార్యక్రమానికి 17న మంగళవారం రావాలని సూచించారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## క్రీడల్లో రాణించాలి



కడప కార్పొరేషన్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:

క్రీడాకారులు పోటీలలో రాణించాలని తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గీత, కార్యదర్శి విజయభాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం వైఎస్ఆర్ ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ చూపడం ద్వారా దేశానికి, రాష్ట్రానికి, జిల్లాకు, సొంత ఊరికి పేరు తెచ్చిన వారవుతారని తెలిపారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. శిక్షణలో మెలకువలు నేర్చుకోవడం ద్వారా ప్రతిభ చూపేందుకు వీలవుతుందని చెప్పారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీరధారుడ్యానికి దోహదపడతాయని పేర్కొన్నారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కొన్నిపాటి వెంకటేష్, రాజశేఖర్, ఫాజిల్‌బాషా, రేవంత్‌రెడ్డి, శ్రీకృష్ణ వంశీలు వ్యవహరించారు. కార్యక్రమంలో ఉదయకుమార్, విజయలక్ష్మి, గోపి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేడు మిలాద్ ఉన్ నబి

వేంపల్లె, సెప్టెంబరు 15, ప్రభాతవార్త ః

ముస్లిం సోదరులు సోమవారం మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని ఎంతో ప్రాముఖ్యంగా నిర్వహించుకుంటారు. ముస్లిం మతంలో మిలాద్ ఉన్ అబి పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఇస్లాం మతాన్ని స్థాపించిన మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజును మిలాద్ ఉన్ నబి పండుగను జరుపుకుంటారు. ఈ పండుగను మావలీద్ అని కూడా పిలుస్తారు. దీని అర్థం అరబిక్‌లో పుట్టుక, మబలీద్ వాలాద అనే పదం నుండి ఉద్భవించింది. అంటే పుట్టడం అని అర్థం. అరబిక్‌లో నబి అనే పదానికి ప్రవక్త అని అర్థం. మొత్తంగా ఈద్ మిలాద్ ఉన్ నబి అంటే ప్రవక్త పుట్టిన పండుగ అని అర్థం వస్తుంది. మహమ్మద్ ప్రవక్త దేవుడి నుండి వచ్చిన దూత అని ముస్లింలు నమ్ముతారు. దయ, దర్మబద్ధమైన జీవితాలను ఎలా జీవించాలో ప్రజలకు చూపించడానికే మహమ్మద్‌ను అల్లాహ్ పుట్టించాడని విశ్వసిస్తారు. ఈ మాసంలోనే మహమ్మద్ పుట్టిన నెల కాబట్టి ఈనెలలో ఎప్పుడైనా ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబి పండుగను జరుపుకుంటూ నిరుపేదలకు అన్నదానం చేస్తారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లోని మూడో నెల రబివుల్ అవల్ 12వ తేదీ వస్తుంది. భారతదేశంలో సాధారణంగా జరుపుకునే ఉరుసు ఉత్సవాలలో ఇది ఒకటిగా చెప్పుకోవచ్చు. నిరుపేద ముస్లింలకు అన్నదాన కార్యక్రమాలు ప్రతి ముస్లిం సోదరులు చేపడతారు.

## మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలి



బద్వేలు అర్బన్, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త):

ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు తక్షణమే 35 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని ఎస్టీయూ రాష్ట్రప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సుభాష్ గాయత్రి కళాశాలలో నిర్వహించిన బద్వేలు ప్రాంతీయ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సకాలంలో పీఆర్‌సీలు అమలు చేయకుండా జాప్యం చేయడం పాలకులకు అలవాటుగా మారిందన్నారు. 2023 జూలై నుంచి 12వ పీఆర్‌సీ అమలు కావలసి ఉండగా ఇంతవరకు కమిషన్ ఏర్పాటు గాని, విధి విధానాలు గాని ప్రకటించకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విధి విధానాలతో కూడిన 12వ పీఆర్‌సీని నియమించి నివేదిక సమర్పణకు గడువు విధించాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణారెడ్డి, బాలగంగిరెడ్డిలు మాట్లాడుతూ ప్రాథమిక విద్యారంగానికి గొడ్డలిపెట్టుగా పరిణమించిన 117 జీవోను వెంటనే రద్దుచేసి బడుగు, బలహీనవర్గా పిల్లలకు విద్యను దగ్గర చేయాలన్నారు. అనాలోచితంగా చేపట్టిన సర్దుబాటు ప్రక్రియ కారణంగా ప్రాథమిక పాఠశాలలు తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్తును నడిరోడ్డున పడేసే సీపీఎస్, జీపీఎస్ లను అంగీకరించమన్నారు. 2003 డిఎస్సీ వారికి ఓపీఎస్ అమలు చేయాలన్నారు. అనంతరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ బాష, సంగమేశ్వర్‌రెడ్డిలు మాట్లాడుతూ 12వ పీఆర్‌సీ బకాయిలు చెల్లించాలని సరెండర్ లీవ్‌ల చెల్లింపులో పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల హాఫ్‌పే లీవ్‌ల ఎన్‌క్యాష్‌మెంట్ బిల్లుల చెల్లింపులో సంవత్సరాలు ఎదురుచూడడం ఇప్పుడే చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాదర్‌బాష, ప్రమీల, నాగేశ్వరరావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటి మెంబర్ చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర కమిటి కోకన్వీనర్ వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కౌన్సిలర్లు క్రిష్ణారెడ్డి, రవికేశవరావు, జిల్లా ఆర్థిక కార్యదర్శి రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## మర్రికుంటపల్లెలో వైభవంగా వినాయక నిమజ్జనం

కలికిరి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ పాత హరిజనవాడలో ఆదివానం వినాయక నిమజ్జనం అత్యంత వైభవంగా జరిగింది. వినాయక పండగ సందర్భంగా గ్రామంలో 2 చోట్ల వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి గత వారం రోజులుగా నిత్యం చెక్కభజనలు, కోలాటాల మధ్య వినాయకునికి పూజలు నిర్వహించారు. ఆదివారం వినాయక విగ్రహాలను గ్రామ పురవీధుల్లో ఊరేగించడంతో గ్రామస్తులు స్వామి వారి విగ్రహాలు పూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహాలను గ్రామ పొలిమేర వద్ద నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి పర్యవేక్షణలో కానిస్టేబుల్ జిలానీ, నాగరాజులు బందోబస్తు నిర్వహించి ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వీక్షకులను ఆనందింపజేసిన చిన్నారుల నృత్యాలు



కడప కార్పొరేషన్, జూన్ 2, ప్రభాతవార్త:

ఆటవిడుపులో భాగంగా ఆదివారం కడప శిల్పారామంలో మిస్సా మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో కడప అఖిల్ డ్యాన్స్ అకాడమి చిన్నారులు తమ నృత్య ప్రదర్శనలతో వీక్షకులను ఆనందింపజేశారు. జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, సినీ గీతాలకు స్టెప్పులతో వీక్షకులను ఆనందింపజేశారు. శిల్పారామం పరిపాలనాధికారి పి.శివప్రసాద్‌రెడ్డి ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## శ్రీ రమాదేవి సహిత శ్రీ సత్యనారాయణ స్వామి మండల పూజకు ప్రజలు తరలి రండి

బద్వేల్,సెప్టంబర్15,ప్రభాతవవార్త :

మండల కేంద్రంలోని నెల్లూరు రోడ్డు నందు గల గౌరిశంకర్ నగర్ నందు వెలసిన శ్రీ రమాదేవి సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వారి మండల పూజ ఈ నెల 17వ తేదీ మంగళవారం ఘనంగా జరుగునని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 17వ తేదీ మంగళవారం ఉదయం 7గంటల నుండి గణపతి పూజ, పుణ్యవచనము. మహావ్యాస పూర్వక ఏకాదశ రుద్రిభిషేకము, స్వామి వారికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక అలంకారము, గణపతి, విష్ణు,శాంతి పౌష్టిక, రుద్ర స్వాహాకార, నవగ్రహ హోమము జరుగును అలాగే మద్యాహ్నం 12గంటలకు సర్వసభ్య సమావేశం జరుగును అలాగు చందాదారులకు సన్మాన కార్యక్రమము ఏర్పాట చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కావునా మండలంలోని భక్తులు, ప్రజలు విరివిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి స్వామి వారి ఆశీస్సులు పొందాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో మెగా కంటి పరీక్ష శిబిరం

రామాపురం, జూన్ 2, ప్రభాతవార్త:

రామాపురం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం మరియు అరవింద్ ఐ ఆసుపత్రి తిరుపతి వారి ఆధ్వర్యంలో కంటి పరీక్ష శిబిరం నిర్వహించడం జరిగందని ఈ శిబిరానికి 150 మంది కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరమైన వారిని తిరుపతి అరవింద్ ఐ ఆసుపత్రికి తీసుకెళ్లి ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పి.ఎస్.హరినాథ్‌రెడ్డి తెలిపారు. అనంతరం అరవింద్ ఐ ఆసుపత్రి పీఆర్వో గౌరిశంకర్, నూకల రవీంద్రలు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి వారు మాకు చాలా సహాయ సహకారాలు అందించి రాయచోటి నియోజకవర్గం మొత్తం కంటి ఇబ్బందులు లేకుండా చేయాలని కోరారు. ఈ శిబిరంలో డా.ఆమని, డా.భవాని పర్యవేక్షణలో మొత్తం కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. డాక్టర్లు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి వారు మంచి మంచి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ఈ శిబిరంలో లయన్ వెంకట రామిరెడ్డి, మండల నాయకులు ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసులు, ఎస్.శివారెడ్డి, గడికోట భాస్కర్‌రెడ్డి, గంగిరెడ్డి, మదన దేరంగుల శంకర్, రామ్మోహన్, నారాయణ, అరవింద్ ఐ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## విశ్వేశ్వరయ్య గొప్ప ఇంజినీరు

వేంపల్లె, సెప్టెంబరు 15, ప్రభాతవార్త ః

భారతరత్న మహామేధావి అయిన స్వర్గీయ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గొప్ప ఇంజినీరు అని కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి కొనియాడారు. వేంపల్లెలో ఆదివారం విశ్వేశ్వరయ్య 164వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ నవభారత నిర్మాణంలో ఆయన పాత్ర ప్రశంసనీయం అన్నారు. మైసూరు వద్ద నిర్మించిన కృష్ణా రాజసాగర్ ఆనకట్ట, మహానదిపై హిరాకుడ్ ఆనకట్ట, మూసినది వరదల నుండి హైదరాబాదును కాపాడడం, టీటీడీ ఘాట్‌రోడ్డు నిర్మాణం, మైసూరు శాండల్ సబ్బు తయారీ, వీటన్నింటి రూపశిల్పి విశ్వేశ్వరయ్య అన్నారు. 8 విశ్వవిద్యాలయాలు ఆయనకు గౌరవ డాక్టరేట్లు ఇచ్చాయాన్నరు. ఆయన పుట్టినరోజైన సెప్టెంబరు 15 ను ఇంజినీర్ల దినంగా జరుపుకోవడం సమంజసం అన్నారు.

– ఆధునిక యుగంలో మరోవిశ్వకర్మ ః ఆధునిక యోగంలో మరో విశ్వకర్మ భారత రత్న ఆదర్శ ఇంజినీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, టీడీపీ మండల కన్వీనరు సింగారెడ్డి రామమునిరెడ్డిలు అన్నారు. ఆదివారం వేంపల్లెలో ఎన్డీఏ నేతలు కలిసి రహదారులు, భవనముల శాఖ అతిథి గృహంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాభివృద్ధి నిర్మాణంలో విశ్వేశ్వరయ్య పాత్ర గొప్పదన్నారు. తిరుమల రహదారి నిర్మాణం, విశాఖపట్నం ఓడరేవును సముద్రకోత నుండి రక్షించడం ఆయన చలువే అన్నారు.

## చెమ్ముమియాపేటలో ఘనంగా వినాయక ఉత్సవాలు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:



కడప నగరం చెమ్ముమియాపేటలో గత 9 రోజులుగా వినాయక ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వికాస్ హరికృష్ణ చెమ్ముమియాపేట యూత్ ప్రసాద్, భాను తదితరుల ఆధ్వర్యంలో ఉత్సవాలు జరిగాయి. వికాస్ స్కూలు కరస్పాండెంట్ హరికృష్ణ మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుంచి చెమ్ముమియాపేట యూత్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. 9వ రోజున ఎమ్మెల్యే మాధవిరెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి ఈ కార్యక్రమానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం రావడం చంద్రబాబు నాయుడు 3వ సారి సీఎం కావడం రాష్ట్ర ప్రజలకు అన్ని విధాలుగా మంచి జరుగుతుందని తెలిపారు. రైతులకు, ప్రజలకు ఎంతో మంచి జరుగుతోందని ఇది కేవలం తెదేపా ప్రభుత్వం వల్లనే సాధ్యమన్నారు.

# చూపు లేకున్నా ఫుట్‌బాల్ ఆడేస్తోంది!



ఆ స్టేడియంలో ఫుట్‌బాల్ క్రీడ జరుగుతోంది. అయితే ఆడేవాళ్లు కళ్లకి గంతలు కట్టుకుని ఉన్నారు. అయినా బదుపుగా బంతిని కాళ్లతో తోస్తూ గోల్ దిశగా నడిపిస్తున్నారు. వాళ్లలో ఒకరు.. 26 ఏళ్ల నిర్మా మనుభాయ్ ఠాకర్గా. ఆమె గాలిలో వస్తోన్న బంతి వేగాన్నీ నేలపై అది కదిలే శబ్దాన్నీ అంచనావేస్తూ సునాయాసంగా ఫుట్‌బాల్ ఆడేస్తోంది. సాధనతో కొద్దికాలంలోనే అంతర్జాతీయ క్రీడాకారిణిగా నిలిచింది.



గుజరాత్, సబర్‌కాంతా జిల్లాలోని రెహదా గ్రామంలో ఓ పేద కుటుంబంలో పుట్టింది నిర్మా. తండ్రి మనుభాయ్‌రైతు. తల్లి లఖూబెన్ గృహిణి. మనుభాయ్ పుట్టుకతోనే అంధురాలు. ఆమెకు చూపు తెప్పించడం కోసం ఆసుపత్రులన్నీ తిప్పారు. కంటిలోని రక్త నాళం దెబ్బ తినడంతో అది కష్టసాధ్యమని చెప్పారు వైద్యులు. దాంతో తీవ్ర వేదనకు గురయ్యారు తల్లి దండ్రులు. ఎలాగో గుండె దిటవు చేసుకుని చది వించాలని అనుకున్నారు. అందుకని స్కూల్లో చేరుద్దామని తీసుకెళ్తే అంధులకి ప్రవేశం లేదన్నారు. గ్రామ సర్పంచి సిఫార్సు తో ప్రాథమిక పాఠశాలలో నిర్మాకు చోటిచ్చారు. స్కూల్‌లో తోటి విద్యార్థుల్లా బోర్డుపై అక్షరాలు చదవలేను. వినడం తప్ప రాయలేను. దీంతో చాలా ఇబ్బంది పడేదాన్ని. టీచర్ పాఠం చెబుతుంటే త్వరగా అర్థం చేసుకోలేకపోయేదాన్ని. దాంతో తోటిపిల్లలను అడిగి తెలుసుకుందామని ప్రయత్నించేదాన్ని. కానీ క్లాసులో వాళ్లెవరికీ నేనొకదాన్ని ఉన్నాన్న ఆలోచనే ఉండేది కాదు. కష్టంగా అనిపించేది. అప్పుడు నాలాంటి వారి కోసం నడుపుతున్న ఒక ఎన్జీవో గురించి కనుక్కున్నారు నాన్న. అది నా జీవితాన్ని ఊహించని మలుపు తిప్పింది అంటోంది నిర్మా.

**బ్రెయిలీ నేర్చుకున్నా....** నిర్మా ఉండే గ్రామానికి 13 కిలోమీటర్ల దూరంలో 'నేషనల్ అసోసియేషన్ ఫర్ ద బ్లైండ్' అనే ఓ సేవాసంస్థ ఉంది. అంధులు, వైకల్యం ఉన్నవారికి చేయూతని అందిస్తోన్న ఆ సంస్థలో ఆమెను చేర్చాడు తండ్రి. అక్కడే బ్రెయిలీ నేర్చుకుంటూ చదువు కొనసాగించి పదో తరగతి పాసయ్యా. ఆ తర్వాత అహ్మదాబాద్ వెళ్లి చదువుకున్నా. గుజరాత్ యూనివర్సిటీ లో బిఎ పూర్తిచేశా. టీచర్ అవ్వాలనే కలతో బిఇడి చదువుతున్నా. మూడేళ్ల క్రితం నాన్న చనిపోతే, అమ్మ ఒంటరిగానే ఇంటి బాధ్యతలు చూసుకుంటూ నన్ను చదివిస్తోంది అంటుందీమె.

**ఫుట్‌బాల్ గురించి విని.....** కాలేజీలో తనలాంటి అంధ విద్యార్థి విష్ణు వఘేలా ఫుట్‌బాల్ ఆడుతున్నాడని తెలిసి, ఓసారి వివరాలు అడిగింది నిర్మా. ఫుట్‌బాల్ ఆడే విధానం నచ్చి, ఆసక్తి పెంచుకుంది. అప్పటివరకు ఫుడ్‌బాల్ గురించి తెలీదు. విష్ణుని నేర్పమని అడిగారు. తీరా పాస్, కిక్ నేర్చుకున్నప్పుడు కిందపడి దెబ్బలు తగలడం, తోటి క్రీడాకారుడిని ఢీకొనడం జరిగేవి. కంగారు పడేదాన్ని, మొత్తమ్మీద ఎలాగో నానా కష్టాలూ పడి ఈ క్రీడలో శిక్షణ తోసుకున్నా. బాగా ఆడగలను అని నా మీద నాకు నమ్మకం వచ్చాక పోటీల్లో పాల్గొంటున్నా. మూడేళ్ల నుంచి పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ఆడాను. రోజూ దాదాపు నాలుగైదు గంటలు ఆట ప్రాక్టీస్ చేస్తా. అందులో భాగంగా యోగా, రన్నింగ్, వర్కవుట్లు తప్పనిసరిగా ఉంటాయి అని చెబుతున్న నిర్మా. 'ద ఇంటర్నేషనల్ బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ (ఐబిఎస్ఎ)' ఛాంపియన్‌షిప్‌లో అయిదు మ్యాచ్‌లు ఆడింది. మాతృదేశం తరఫున ఇటీవల అంతర్జాతీయస్థాయి పోటీలకు ఇంగ్లండ్, జపాన్ వెళ్లింది. 'విమానమెలా ఉంటుందో కూడా తెలియని నేను విదేశాలకి వెళ్లడంకన్నా, దేశం కోసం ఆడుతున్నందుకు గర్వంగా ఉంది. ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాన్ని సాధించాలన్నదే నా లక్ష్యం అని చెబుతున్న నిర్మా కల నెరవేరాలని కోరుకుందాం.

## నిద్రలేమికి చెక్‌పెట్టే వాల్‌నట్స్

వాల్ నట్స్ మనదేశంలో పండే పంట కాదు కనుక. ఇంగ్లీష్ పేరుతోనే ప్రసిద్ధం. మన నిఘంటువుల్లో కొండగోగు, ఔలచెట్టు.. అన్నారు కానీ అలా చెబితే ఎవరికీ అర్థం కాదు. పేరు ఏదైతేనేం. ఇవి ఆరోగ్యానికి చాలా మంచివి. బాదం పప్పుల్లా వీటిలో పోషకాలు అధికం. వాల్ నట్స్‌లో సోడియం, పీచు, క్యాల్షి యం, ఐరన్ పొటాషియం, విటమిన్లు, గుడ్ కొలెస్ట్రాల్..ఇలా శరీరానికి అవసరమైనవెన్నో ఉన్నాయి. రక్తపోటు తగ్గుతుంది. టైప్-2 డయాబెటిస్ నుంచి ఉపశమనం కలుగుతుంది. ఎముకలు, దంతాలు దృఢంగా ఉంటాయి. జీర్ణప్రక్రియ బాగుంటుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. మతిమరుపు రాదు. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. కురులు ఆరోగ్యంగా ఉంటాయి. అధిక బరువుతో బాధపడేవారికి ఇవి మంచి ఆహారం ఊబకాయం రాకుండా, తగినంత బరువు ఉండేలా సాయపడతాయి. శరీరంలో చేరిన హాని కలిగించే బ్యాక్టీరియాను నశింపచేసి, నారోగ్యాల పాలు కాకుండా కాపాడతాయి.క్యాన్సర్‌ను నిరోధిస్తాయి. చర్మం ముడతలు పడదు, నిగారిస్తుంది. వీటిలోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె జబ్బులను నిరోధిస్తాయి. నిద్రలేమితో బాధపడేవారు వీటిని క్రమం తప్పకుండా తినడం వల్ల ప్రయోజనం ఉంటుంది.



## మరెందరో ఇంజినీర్లుగా రాణించాలి



కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:
మరెందరో ఇంజినీర్లుగా రాణించాలని ఇంజినీరు పితామహుడు భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి జేకే జనం కోసం సేవ విద్య సాంస్కృతిక క్రీడాభివృద్ధి రాష్ట్ర అధ్యక్షులు లయన్ పఠాన్ ఖాదర్ బాషా అన్నారు. ఆదివారం విశ్వేశ్వరయ్య జయంతి శుభ సందర్భంగా ఎల్ఐసీ సర్కిల్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన గొప్పదనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే సేవా సమితి అధినేత అబ్దుల్ రాయల్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఇంజినీర్లకు జేజేలు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:
మనసులో నిర్మాణపరమైన ఏదైనా ఆలోచన వస్తే దానిని నిర్మించి వారి కలలను సాకారం చేయడమే ఇంజినీర్ల నైపుణ్యం, ప్రపంచ వ్యాప్తంగా నిర్మాణరంగం అంచలంచెలుగా అభివృద్ధి చెందుతుందంటే దానికి ఇంజినీర్ల సృజనాత్మకకృషేనని, రాయలసీమ ట్రేడ్ యూనియన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడగలం ప్రసాద్ అన్నారు. ఇంజినీర్ల కృషి లేకుండా ఈ సమాజాన్ని ఊహిచలేమని, ఎప్పటికప్పుడు మారుతున్న కాలానికి, ప్రజల ఆలోచనలకు అనుకూలంగా నిర్మాణ రంగమే కాదు అనేక రంగాలలో వారి కృషి ఉందని ఇంజినీర్లందరికి రాయలసమ ట్రేడ్ యూనియన్ జేజేలు పలుకుతోందన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ నందు 4878 కేసులు పరిష్కారం

- వైఎస్ఆర్ జిల్లాకు 5వ ర్యాంక్

కడప లీగల్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:
జిల్లా వ్యాప్తంగా 14వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 23 బెంచీలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్‌లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4484 క్రిమినల్, 270 సివిల్, 124 ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కారం అయ్యాయని కక్షిదారులకు రూ.24,72,78,105 చెల్లించడం జరిగిందన్నారు. కడపలో 1544, ప్రొద్దుటూరు 542, రాజంపేట 56, రాయచోటి 106, బద్వేలు 1202, జమ్మలమడుగు 721, సిద్దవటం 118, రైల్వే కోడూరు 66, పులివెందుల 301, నందలూరు 32, లక్కిరెడ్డిపల్లె 58, కమలాపురం 132 కేసులు జాతీయ లోక్ అదాలత్ నందు పరిష్కరించడం జరిగిందన్నారు. సహకరించిన అన్ని శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రికార్డుస్థాయిలో వినాయకుడి లడ్డూ వేలం

- రూ.10.25లక్షలు పలికిన లడ్డూ



పులివెందుల, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :
పులివెందులలోని మైత్రిలేఔట్ నందు ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవం 9వ రోజు నిమజ్జనంలో భాగంగా ఆదివారం లడ్డూ వేలం పాటలు నిర్వహించారు. తెదేపా జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్‌కుమార్‌రెడ్డి వేలం పాటలో రూ.10,25,116లకు లడ్డూను దక్కించుకున్నారు.

## వర్క్‌షాప్‌కు హాజరైన యూసీఐఎల్ అధికారులు

పులివెందుల రూరల్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :
తాడిపత్రిలోని అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రాయలసీమ ఛాప్టర్ మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన లేటెస్ట్ మైనింగ్ టెక్నాలజీస్ పై ఒకరోజు నిర్వహించిన వర్క్‌షాప్‌కు ఎం.తుమ్మలపల్లె యూసీఐఎల్ అధికారులు హాజరయ్యారు. మైనింగ్ పరిశ్రమలో వినూత్న పరిష్కారాలు, ఉత్తమ అభ్యాసాల గురించి విలువైన సమాచారం తెలుసుకున్నారు.

# చక్కెరతో ఎన్నో రకాల ఉపయోగాలు



నిత్య జీవితంలో చక్కెర పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అయితే కేవలం ఆహార పదార్థాల్లోనే కాకుండా ఇతరత్రా వివిధ సందర్భాలలో చక్కెరను ఎన్నో రకాలుగా ఉపయోగించవచ్చు. తెలుసుకుందాం..

**మరకలు మాయం..** చేతులకు గ్రీజు అంటుకున్నప్పుడు ఒక్కోసారి ఎంత కడిగినా వదలదు. అలాంటప్పుడు లిక్విడ్ హ్యాండ్‌వాష్‌లో కాస్త చక్కెర వేసి ఆ మిశ్రమంతో చేతుల్ని శుభ్రం చేసుకుంటే నగ్రీజు మరకలు పోతాయి. ఇక మనం గార్డెన్‌లో పని చేసునతన్న ప్పుడు దుస్తులకు మట్టిఅంటుకోవడం సహజం.దీన్ని సులభంగా వదిలించుకోవాలంటే గోరువెచ్చటి నీటిలో కాస్త చక్కెర వేసిపేస్ట్‌గా కలుపుకోవాలి. దీన్ని మరక ఉన్న చోట పూసి గంట పాటు పక్కన పెట్టాలి.ఆ తర్వాత శుభ్రం చేస్తే సరిపోతుంది,



**వెండి వస్తువులు మెరవాలంటే....** ఉప్పు గాలి, నీరు కారణంగా వెండి వస్తువులు కొన్ని రోజులకు మెరుపును కోల్పోతాయి. మరి, అలాంటి వాటిని తిరిగి మెరిపించడానికి చక్కెర ఉపయోగపడుతుంది. ఇందుకోసం.. ఒక పాత్రలో మూడు టేబుల్ స్పూన్ల చక్కెర తీసుకొని అందులో టేబుల్ స్పూన్ రోజ్ వాటర్ వేసి చక్కెర కరిగేంత వరకు బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని వెండి వస్తువులు కడగడానికి ఉపయోగిస్తే సరి. అవి తళతళా మెరిసిపోవడం ఖాయం.



**దుర్వాసనను పోగొట్టడానికి.....** మిక్సీ జార్లు, కాఫీ గ్రైండర్స్, ఇతర డబ్బాలు.. వంటివన్నీ ఎక్కువ రోజులు వాడకుండా మూతపెట్టె అలాగే ఉంచడం వల్ల కొన్ని రోజులకు వాటి నుంచి అదో రకమైన వాసన వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటప్పుడు ఆ వాసనను తొలగించడానికి చక్కెర బాగా ఉపయోగ పడుతుంది. ఇందుకోసం కాఫీ గ్రైండర్స్, మిక్సీ .జార్లు.. వంటి వాటిలో పావు కప్పు చక్కెర వేసి కాసేపు గ్రైండ్ చేయాలి. ఆ తర్వాత కడిగేస్తే సరిపోతుంది. ఇలా చేయడం వల్ల అందులోని వాసనను చక్కెర గ్రహిస్తుంది. ఇక ఇతర డబ్బాల విషయంలో అయితే ఒక టీస్పూన్ చక్కెరను వాటిలో వేసి మూత పెట్టాలి, తరిగి ఆ బాక్కులను ఉపయోగించుకునే ముందు శుభ్రంగా కడిగితే వాటి నుంచి ఎలాంటి వాసన రాకుండా ఉంటుంది.

**తుప్ప వదలగొట్టండిల..** సామాన్లకు పట్టిన తుప్పును వదలగొట్టే శక్తి చక్కెరకు ఉంది. ఒక నిమ్మకాయ రసాన్ని తీసుకొని అందులో మూడు టేబుల్‌స్పూన్ల చక్కెర వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తుప్ప పట్టిన వస్తువులపై వేసి కడిగితే అవి సులభంగా శుభ్రపడతాయి.

**ఫ్లోర్‌పై మరకలు పడ్డాయా?...** టైల్స్ పై ఏదైనా మరక పడితే అంత సులభంగా వదలదు. అలాంటప్పుడు ఆ మరకను చక్కెరతో శుభ్రపరిస్తే సరి. ఇందుకోసం ఒక గిన్నెలో నాలుగు టేబుల్‌స్పూన్ల వెనిగర్, కద్దిగా చక్కెర తీసుకొని బాగా కలపాలి. ఈ మిశ్రమంలో దూదిని ముంచి, మరక ఉన్న చోట రుద్దాలి. అంతే మరక ఇట్టే వదిలిపోతుంది.

**మరిన్నీ ...**

- ఉల్లిపాయలు కట్ చేసిన తర్వాత చేతులకు అంటుకున్న వాసన పోవాలంటే.. టేబుల్‌స్పూన్ చక్కెరకు టీస్పూన్ లిక్విడ్ హ్యాండ్‌వాష్ కలిపి ఆ మిశ్రమంతో చేతుల్ని రుద్దుకోవాలి. ఫలితంగా చేతుల నుంచి వాసన రాకుండా జాగ్రత్తపడచ్చు.
- మూడు టేబుల్ స్పూన్ల చక్కెరకు టేబుల్ స్పూన్ బేకింగ్ పౌడర్ కలిపి కొన్ని నీళ్లు పోసి చిక్కగా చేసుకోవలి. ఈ మిశ్రమంతో పాత్రలను శుభ్రం చేస్తే అవి మరింతగా శుభ్రపడతాయి. ఇది సహజసిద్ధమైన డిటర్జెంట్‌లా పనిచేసి వాటిని మెరిపిస్తుంది.

# వర్షాకాలంలో వ్యాధులు రాకుండా !



తొలకరితో వాతావరణం కాస్త చల్లబడింది. అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. అయితే ఈ కాలంలో గాలిలోని అధిక తేమ వల్ల హానికారక బ్యాక్టీరియా వృద్ధి చెందే అవకాశం ఎక్కువ. ఇది మన రోగనిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం చూపి వివిధ రకాల వ్యాధుల బారిన పడేలా చేస్తుంది. అందుకే ఈ కాలంలో ఆరోగ్యం విషయంలో మరింత శ్రద్ధ వహించాలంటున్నారు నిపుణులు.

**విటమిన్-డి' లోపం ..** ఎముకల దృఢత్వానికి విటమిన్ 'డి' చాలా అవసరం. మరి, ఈ విటమిన్ పొందాలంటే ఉదయాన్నే లేలేత ఎండలో కాసేపు నిలబడాలి. అయితే ఈ కాలంలో ఆకాశం మబ్బులు పట్టడం వల్ల ఉదయాన్నే ఎండ వచ్చే రోజులు తక్కువ. ఫలితంగా శరీరానికి సరిపడా విటమిన్ 'డి' అందకపోవడం వల్ల కూడా వివిధ రకాల వ్యాధులు దాడిచేయచ్చు. అందుకే ఈ కాలంలో సూర్యరశ్మి లేకపోయినా విటమిన్-డి కోసం ప్రత్యామ్నాయ మార్గాల్ని ఎంచుకోవాలి. ఈ విటమిన్ అధికంగా లభించే చేపలు, గుడ్లలోని పచ్చసొన, పుట్టగొడుగులు, ఛీజ్, కమలాఫలం..వంటి ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. మరీ అత్యవసరమైతే నిపుణుల సలహా మేరకు విటమిన్-డి సప్లిమెంట్స్ కూడా వాడచ్చు.

**దోమల నుంచి రక్షణకు ...** వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువ! వీటి కారణంగా మలేరియా, డెంగ్యూ, చికన్‌గునియా.. వంటి వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో వీటి బారిన పడకూడదంటే ఇంట్లో దోమల బెడద లేకుండా చూసుకోవాలి. ఈ క్రమంలో ఇంట్లోని చెత్తను ఎప్పటిప్పుడు తొలగించడం, ఆరుబయట నీళ్ల నిలవకుండా జాగ్రత్తపడడం, ఇంటి చుట్టూ క్రిమిసంహారకాలను స్ప్రే చేయడం, తులసి-బంతి-లావెండర్.. వంటి మొక్కలను ఇంటి చుట్టూ కుండీల్లో పెంచుకోవడం, ఇంట్లో అక్కడక్కడా కొన్ని అత్యవసర నూనెలు, కర్పూరం, వంటివి ఏర్పాటుచేయడం వల్ల దోమల బెడదను తగ్గించుకోవచ్చు.

**ఆహారం విషయంలోనూ.!,,,,,,,** బయట వర్షం పడుతుంటే. వేడివేడి స్నాక్స్‌పైకి మనసు లాగడం సహజమే. అయితే వీటిని మరీ ఎక్కువగా తినడం, బయటతయారుచేసే వాటికి ప్రాధాన్యమివ్వడం.. వల్ల అజీర్తి, జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి ఇలాంటివి ఇంట్లోనే పరిశుభ్రంగా తయారుచేసుకొని తినడం మంచిది. అది కూడా మితంగానే! పైగా ఈ కాలంలో జీర్ణక్రియ నెమ్మదిగా సాగుతుంది కాబట్టి తేలిగ్గా జీర్ణమయ్యే కాయగూరలు, సూప్స్, బ్రెడ్, పెరుగన్నం.. వంటివి తీసుకోవడం మంచిది. వీటితో పాటు మరిగించి చల్లార్చిన నీళ్లు తాగడం, తాజా కాయగూరలు-పండ్లు, ఆకుకూరల్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. తద్వారా ఆరోగ్యంగా ఉండచ్చు.

**సీజనల్ అలర్జీలకు దూరంగా..!** వాతావరణంలోని మార్పుల వల్ల జలుబు, దగ్గు..వంటి సీజనల్ సమస్యలు తలెత్తడం సహజం. అయితే ఆస్తమా వంటి శ్వాసకోశ సంబంధిత సమస్యలున్న వారిలో ఇవి మరింత ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఒక్కోసారి ఇంట్లో ఉండే కంటికి కనిపించని క్రిమికీటకాలు కూడా ఇలాంటి సీజనల్ అలర్జీలకు కారణమవుతా యంటు న్నారు నిపుణులు. కాబట్టి వీటి బారిన పడకుండా ఉండేందుకు..ఇంట్లోని గాలిని శుద్ధి చేసే మొక్కల్ని పెంచుకోవాలి. మనీ ప్లాంట్, స్నేక్ ప్లాంట్, పీస్ లిల్లీ, స్పైడర్ ప్లాంట్.. వంటివి మేలు చేస్తాయి. అలాగే డాక్టర్ సలహా మేరకు ఫ్లూ వ్యాక్సిన్ వేయించు కోవడం, రోగనిరోధక శక్తిని పెంచే డ్రైఫ్రూట్స్ 'సి' విటమిన్ ఎక్కువగా ఉండే పదార్థాలు, పెరుగు, ఆకుకూరలు, మొదలైనవి తీసుకోవడం, ఆవిరి పట్టడం..వంటివి క్రమం తప్పకుండా పాటించడం వల్ల ఇలాంటి సీజనల్ అలర్జీలకు దూరంగా ఉండచ్చు. వర్షా కాలంలో అంటేనే వ్యాధుల కాలం. మనం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అప్పుడప్పుడూ పలు అనారోగ్యాలు తలెత్తుతూనే ఉంటాయి. అలాగని వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుల్ని సంప్రదిస్తే తీవ్రత తక్కువగా ఉన్నప్పుడే ఆయా అనారోగ్యాల్ని నయం చేసుకోవచ్చు.




## కర్మ ఫలం

కర్మ ఫలం కౌండిన్య మహర్షి ఓసారి వైకుంఠానికి వెళ్లాడు. మార్గమధ్యంలో తాను చూపిన కొన్ని విచిత్ర దృశ్యాల గురించి శ్రీమహావిష్ణువు వద్ద ప్రస్తావించాడు. 'స్వామీ! ఒక మామిడిచెట్టు విరగ కాసింది. సమృద్ధిగా ఆకులు, ఫలాలున్నా దాని మీద ఒక్క పక్షీ లేదు. కొంత దూరం వచ్చాక ఓ ఆవు కనిపించింది. పచ్చని పొలంలో తిరుగాడుతూ కూడా.. అది గడిని తినలేకపోతోంది. ఆ ఆశ్చర్యం నుంచి తేరుకోకముందే గంతులేస్తున్న ఏనుగు, నేలపై దొర్లుతున్న గాడిద కనిపించాయి. వీటి అంతరార్థమేంటో బోధపడలేదు! మీరైనా చెప్పండి అన్నాడు.

# నేర్చుకుంటేనే గెలవగలం !

తమ కలల్ని నెరవేర్చు కుంటూ కోరుకున్న ఉద్యోగంలో కుదురుకున్నా.. పదోన్నతులు అందు కోవడంలో కొందరు వెనకబడుతుంటారు. ఇలాంటప్పుడు పనితీరుని సమీక్షించుకోవడం చాలా అవసరం అదెలాగంటే..

**లక్ష్యాలకు తగ్గ ప్రణాళిక:** ప్రతి ఒక్కరికీ కొన్నిన లక్ష్యాలు ఉండాలన్నది నిజమే అయినా.. వాటిని సాధించడానికి మీ దగ్గర సరైన ప్రణాళిక ఉండో లేదో చూసు కోండి. ఎందు కంటే విజయ తీరాలకు చేరిన వారందరికీ స్పష్టమైన ఆలోచన, ప్లాన్ తప్పనిసరిగా ఉంటాయి మరి. అదీ డాక్యు మెంటేషన్ అయి ఉండాలి. లేదంటే మీ ఆలోచనలన్నీ నీటి మీద రాతలే అవుతాయి. కాలంతో పోటీపడాలి:. ప్రణాళిక వేసుకోగానే విజయం మీ చెంతకి వచ్చేయదు. కాలంపై పట్టు, పనిపై అవగహన కూడా ఉండాలి. ఎంత కష్టమైనా సరే, అనుకున్న గడువు కంటే ముందు చేయగలగాలి. ఇది ఒక్కసారిగా అలవడకపోవచ్చు. కానీ, ప్రయత్నిస్తే సాధ్యమే. ఎందుకంటే ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ కాలం కంటే వేగంగా పరుగెడితేనే గమ్యాన్ని చేరుకునేది.

**నేర్చుకోండి:** ఉద్యోగంలో చేరాం హమ్మయ్య అనకుని సరిపెట్టేసు కోకండి. ఎప్పటికప్పుడు మార్కెట్ పోకడల్ని తెలుసుకుంటూ నైపుణ్యాలను ఒంట పట్టించుకోవాలి. ప్రముఖ సంస్థలు అప్పుడప్పుడూ శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుంటాయి. అలాంటి వాటిని వినియోగించుకుని నైపుణ్యాలతో పాటు జీవన నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి.

**విశ్లేషించుకోండి..** చిన్న విజయానికే పొంగిపోవడం, వెనకబడి నప్పుడు కుంగిపోవడం సరికాదు. ఎట్టి పరిస్థితుల్లోనూ మానసిక స్థైర్యాన్ని కోల్పోకూడదు. పొరపాటు జరిగితే కారణాలను నిశితంగా పరిశీలించుకోవాలి. విశ్లేషించుకుని.. మరోసారి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే పనిలో నైపుణ్యం సాధించడంతో పాటు పదోన్నతులూ అందుకోగలుగుతారు.




**IN THE DEBTS RECOVERY TRIBUANL-2**
1st Floor, Triveni Complex (Palace Heights), Abids, Hyderabad-500001.

**O.A. No.199 OF 2024**

BETWEEN :
CANARA BANK, MADANAPALLI BRANCH, ANDHRA PRADESH ...APPLICANT
AND
DEVARA ANITHA and another ...DEFENDANTS
To
01: **Devara Anitha, W/o. Sri Chinna Reddy,** D.No.5-225, Poola Street, Madanapalli-517325, Andhra Pradesh.
02: **Devara Chinna Reddy, S/o. Sri Baya Reddy,** D.No.5-225, Poola Street, Madanapalli-517325, Andhra Pradesh.

**SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED**

Take Notice, the Applicant Bank has instituted an application under Section 19 of the Recovery of the Debts Due to Bank and Financial Institutions Act, 1993 against you for the recovery of a sum **Rs.28,07,892/-** therein together with current and future interest and other relief's. The above application is now posted to **22.10.2024** for your appearance. You are hereby directed to appear before Honorable Tribunal on **22.10.2024 at 10.30AM at 1st Floor, Triveni Complex (Palace Heights), Abids, Hyderabad-500001,** in the forenoon in person or by a Pleader/Advocate duly instructed as to why the relief prayed for should not be granted. Take notice that in case of default the above application will be heard and determined in your absence.

**Given under my hand the seal of this Tribunal in this the 12th day of SEPTEMBER, 2024**
**// BY ORDER OF THE TRIBUNAL//**
**Sd/- REGISTRAR**
**Debts Recovery Tribunal-2 Hyderabad**

# కోసువారిపల్లెలో జయచంద్రారెడ్డికి బ్రహ్మరథం



**తంబళ్లపల్లె, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:**
తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెలో ఆదివారం తంబళ్లపల్లె తెదేపా ఇన్‌ఛార్జి దాసరిపల్లి జయ చంద్రరెడ్డి, కల్పనారెడ్డికి స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. జయ చంద్రారెడ్డి దంపతులు ఉదయం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ప్రసన్న వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు సమర్పించి పవిత్రోత్సవాలలో పాల్గొని ఆలయ అర్చకులు ఆశీర్వాదాలు పొందారు. జయచంద్రారెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, లోకేష్‌బాబులు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. వరద బాధితులకు మనం ఇచ్చిన ఆర్థిక సాయంపై సీఎం ప్రశంసించారని తంబళ్లపల్లెలో అభివృద్ధిలో నీ వెంట నేనున్నానని తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజా సేవకు అంకితం కావాలని హామీ ఇచ్చినట్లు చెప్పారని తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలపై దృష్టి సారిస్తానని సీఎం భరోసా ఇచ్చినట్లు తెలిపారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తానని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త పీడ్ మల్లికార్జున నాయుడు, లోకనాథ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్దమ్మ, తరుగు శివారెడ్డి, బేరీ శ్రీనివాసులు, ఆదిరెడ్డి, తులసీధర్‌నాయుడు, సోమశేఖర్, మండల ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు, ఉత్తమారెడ్డి, నరసింహులు, మంజునాథ్‌రెడ్డి, పురుషోత్తం, రామచంద్ర, శివరాం, సామిరెడ్డి, శంకర్‌రెడ్డి, కాలా నారాయణ, ధనశేఖర్, వెంకట్‌రెడ్డి, జయరాంరెడ్డి, రామలింగారెడ్డి, మండల వికలాంగుల అధ్యక్షుడు రామాంజులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రూ.51116లు ఆర్థిక సహాయం అందించిన శివగణేష్ ట్రాన్స్‌పోర్టు సంస్థ

**రైల్వే కోడూరు అర్బన్, సెప్టంబర్15, ప్రభాతవవార్త :**



విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సహాయార్థం శివగణేష్ ట్రాన్స్‌పోర్టు సంస్థ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ముక్కా రూపానంద రెడ్డికి ఆదివారం రూ.51116లు అందజేశారు. ఈ సందర్బంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇలా సహాయం చేయడం చాలా మంచి పరిణామం అన్నారు. సర్వం కోల్పోయిన వారికి మానవతా దృక్పదంతో ఇలా ఇవ్వడం చాలా మంచి తరుణం అన్నారు. ఇలాంటి మంచి పనులు చేయడానికి వచ్చిన గోవిందం పల్లెకి చెందిన మాజీ సర్పంచ్ పొలం నాగేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ ఈశ్వర్ రాజు లను ఈ సందర్బంగా ఆయన అభినందించారు.

## ఘనంగా గణనాదుని నిమజ్జనం

**పెనగలూరు, సెప్టంబర్15, ప్రభాతవవార్త :**



మండలంలోని పి కొత్తపల్లి గ్రామంలోని వినాయకుని ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమము నిర్వహించారు. వినాయకుడి విగ్రహాన్ని వీదుల్లో ఊరేగించారు. వినాయకుడు భక్తుల కేరింతలు నాట్యాట మద్య పూజలు అందుకున్నాడు అలాగే గణేష్ లడ్డూ వేలంపాట పాడారు ఈ సందర్భంగా గణేష్ లడ్డూ రూ.2,20,000లు రుద్రాచారి దక్కించుకున్నాడు. ఆదివారం తలమంచి గిరీష్ రెడ్డి మరియు గ్రామస్థుల ఆద్వర్యంలో ఘనంగా నిమజ్జన కార్యక్రమము జరిగినది.

## ఘనంగా వినాయకుడి నిమజ్జనం



**వీరబల్లి, సెప్టంబర్15, ప్రభాతవవార్త :**
మండలంలోని గత వారం రోజులుగా పూజలందుకున్న గణనాధుని ఆదివారం ఘనంగా నిమజ్జనం చేశారు. మండల కేంద్రంలోని బస్టాండు కూడలి వద్ద, రెండు వినాయకుళ్లను, కెయం పల్లె కు చెందిన విగ్రహాలను అట్టహాసంగా గ్రామంలో ఊరేగించి మండలంలోని కోమటి చెరువులో నిమజ్జనం చేశారు.

## రూ.5900లు పలికిన గణేష్ లడ్డూ

**వీరబల్లి, సెప్టంబర్15, ప్రభాతవవార్త :**



మండల కేంద్రంలో వినాయకుడి నిమజ్జనం సందర్భంగా ఆదివారం గణేష్ విగ్రహం వద్ద 12 కేజీల లడ్డూ వేలం పాట పాడారు. ఈ వేలంపాటలో సాయిరాం ఫైర్ వర్క్స్ మాజీ సర్పంచ్ తుమ్మగింజల వెంకటరమణ కుమారుడు తుమ్మగింజల ఆంజనేయులు రూ.59000లకు పాడి గణేష్ లడ్డూను దక్కించుకున్నారు. వినాయక కమిటీ సభ్యులు వీరిని సత్కరించి బ్యాండ్ మేళంతో వినాయక లడ్డూను ఇంటివద్దకు చేర్చారు. అనంతరం నిమజ్జనం చేశారు. వినాయక నిమజ్జనం వద్ద డిజెలు ఏర్పాటు చేసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అనంతరం నిమజ్జన కార్యక్రమము నిర్వహించారు.

## మున్సిపల్ ఛైర్మన్ కుటుంబానికి పరామర్శ

**రాయచోటి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:**



రాయచోటి మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా తండ్రి ఇలియాస్ బాషా అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా కుటుంబాన్ని ఆదివారం వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు పరామర్శించారు. ఇలియాస్ బాషా మృతి పట్ల వారు సంతాపం తెలిపి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహ్మద్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొలిమి హరూన్, కొలిమి చాన్ బాషా, జాకీర్ హుసేన్, ఫయాజ్ అహ్మద్, చిన్న గొల్లపల్లె సర్పంచ్ జయచంద్ర, సుగవాసి శ్యాం, గౌస్ ఖాన్, రియాజ్, సలీం, అబుజర్, ఉమర్, కొత్తిమీర ప్రసాద్, జబీవుల్లా, అష్రఫ్, నియామత్, బేపారి అసద్, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిహైస్కూల్ నందు అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**మదనపల్లె, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**
పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు విశ్రాంత ఐజి రాధాక్రిష్ణ ఆదివారం డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ విగ్రహావిష్కరణ బ్రిడ్జ్ ఇండియా సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ త్యాగం మరువలేనివన్నారు. ఎస్సి, ఎస్టి ఉద్యోగులు, రాజకీయ ప్రముఖులు, ఆర్థికంగా స్థితిమంతులైన వారు ఉన్నారని వీరందరూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాలన్నారు. నూతనంగా ఆవిర్బవించిన బ్రిడ్జ్ ఇండియా సొసైటికి అంబేద్కర్ సంఘాలు సహకారం అందించాలని ఆయన కోరారు. సభ అనంతరం బ్రిడ్జ్ ఇనండియా సొసైటి ప్రతినిధులకు భారతీయ అంబేద్కర్ సేన జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రిడ్జ్ ఇండియా సొసైటి ప్రతినిధులు మునివెంకటప్ప, విశ్రాంత తహశీల్దార్ నరసింహులు, రాజేంద్ర, కెవి.రమణ, ఎవి.రమణ, సుధాకర్, రెడ్డన్నశెట్టి, చిన్నప్ప, చిట్టిబాబు, జయకుమార్, నారాయణ, కెవిరత్నం, కంటి రెడ్డప్పలు పాల్గొన్నారు.




# శాఖాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**మదనపల్లె, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**



శాఖాహారంతో ప్రతి ఒక్కరూ సంపూర్ణంగా జీవించవచ్చునని బ్రహ్మర్షి పితామహ పత్రీజి తెలిపారు. ఆదివారం చౌడేశ్వరీ కళ్యాణ మండపం నందు అహింస గురించి గురువులు, ప్రముఖులు, శాస్త్రవేతలు, వివిధ మతాల వారిచ్చే సందేశాలపై సమావేశం నిర్వహించారు. తొలుత పట్టణంలో మహాకరుణ శాఖాహార మహా సద్భావన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా బ్రహ్మర్షి మాట్లాడుతూ శాఖాహారంతో పాటు ప్రతి ఒక్కరూ ధ్యాన, యోగాలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చునన్నారు. దురలవాట్లకు దూరంగా ఉన్నవారు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ధ్యానం చేసే దాని వల్ల ఏకాగ్రతతో పాటు జ్ఞాపకశక్తి, సంకల్పశక్తి, ఆత్మజ్ఞానం, ఆత్మ విశ్వాసం, ఆత్మసైర్యం, మానసికసైర్యం, మానసిక ప్రశాంతత పొందవచ్చునన్నారు. అంతేకాకుండా బిపి, షుగర్ వంటి వ్యాధులకు దూరంగా ఉండవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, డాక్టర్ ఏవి.సుబ్బారెడ్డి, క్రిష్ణప్ప, మల్లేశ్వరమ్మ, పునిత్, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఎమ్మెల్యే స్టౌవ్‌లు పంపిణీ

**మదనపల్లె, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**



విజయవాడలోని వరద బాధితులకు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా గ్యాస్‌స్టౌవ్‌లు, పాత్రలు పంపిణీ చేశారు. ఆదివారం విజయవాడలోని వరద బాధిత ప్రాంతాలైన పశ్చిమ నియోజకవర్గంలోని ఊర్మిలానగర్, 43వ డివిజన్, రెడ్డికాలనీ, ఏకలవ్యనగర్, కోజినగర్, చర్చి సెంటర్‌ల్లో సుమారు 300మందికిపైగా వరద బాధితులకు గ్యాస్‌స్టౌవ్‌లు, పాత్రలు, రెగ్యులేటర్, నిత్యవసర సరుకులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గంలోని ప్రజల నుంచి సేకరించిన సుమారు రూ.50లక్షల విలువ చేసే నిత్యవసర సరుకులను లారీల ద్వారా తరలించి బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్లే విజయవాడలో వరదల వల్ల బాధితులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నగదుతో పాటు నిత్యవసర సరుకులను తీసుకువచ్చి బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా బియ్యం, కందిపప్పు, వేరుశెనగ గింజలు, రవ్వ, నూనె, ఎర్రగడ్డలు, తెల్లగడ్డలు, గ్యాస్‌స్టౌలు, బట్టలు తదితర వాటిని బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులను పరామర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట నాయకులు నాదేళ్ళ విద్యాసాగర్, కౌన్సిలర్ గాంధీ, సంఘం శీనా, బాలుస్వామి, గణపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంజనీర్స్ డే

**మదనపల్లె, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**
పట్టణంలోని పంచాయితీరాజ్ కార్యాలయ ఆవరణంలో ఆదివారం జేఏసి ఆధ్వర్యంలో ఇంజనీర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మోక్షగుండ విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పదవీవిరమణ పొందిన ఇంజనీర్లును ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ప్రతిభ కనపరచిన 22మంది ఇంజనీరింగ్ విభాగంకు చెందినవారికి అవార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ జేఏసి కన్వీనర్ బాబు రాజేంద్ర ప్రసాద్, రిటైర్డు సిఈ అమరనాథ్‌రెడ్డి, హెచ్ఎన్ఎస్ ఈఈ గద్దం సురేష్‌బాబు, గోపాల్, పిఆర్ డిఈలు విజయమోహన్, నాయక్, మైనర్ ఇరిగేషన్ ఏఈలు సతీష్, శ్రీనివాసులురెడ్డి, వివిధ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన జేఈలు పాల్గొన్నారు.

## వర్షంలేక ఎండుతున్న వేరుశెనగ పంట

**రామసముద్రం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**



రామసముద్రం మండలంలోని వేరుశెనగ పంట వర్షం లేక ఎండుతోంది. పంట దిగుబడి సమయంలో వర్షం పడకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చేతికందే సమయంలో సమయానికి వర్షం పడకపోవడంతో పంట చేతికి దక్కుతుందో లేదో అన్న నిరాశ చెందుతున్నారు. వేరుశెనగ పంటతో పాటు రాగి, జొన్న పంటలు కూడా వర్షం పడకపోవడంతో పంట పూర్తిగా ఎండి నష్టం వచ్చే అవకాశాలు దండుగా ఉన్నాయిని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## బాధితులకు అండగా నిలిచినందుకు విధుల నుంచి తొలిగింపు

**మదనపల్లె, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**




బాధితులకు అండగా నిలిచినందుకు నన్ను విధుల నుంచి తొలించారంటూ ఓ ప్రైవేటు కళాశాల చీఫ్ సెక్యూరిటి ఆఫీసర్ సతీష్ తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 23, 24న పిటి మాస్టర్ తరుణ్ ఇద్దరు అమ్మాయిలపట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు నా దృష్టికి వచ్చిందని దీంతో ముదివేడు పోలీస్‌స్టేషన్‌లో తరుణ్‌పై పోక్సో కేసు నమోదైందని తెలిపారు. అయితే బాధితురాల్లో ఒకరికి అండగా నిలిచానని మరో బాధితురాలి తండ్రి మస్తాన్‌పై ఎస్సి, ఎస్టి కేసు నమనోదు చేయించడం జరనిగిందన్నారు. కళాశాలలోని సిసిటివి పుటేజీల్లో తప్పు ఎవరు చేశారో దానిపై సాక్షాదారులు ఉన్నాయని వాటిని పరిశీలించి తమకు న్యాయం చేయాలని తెలిపారు. అండగా నిలిచానన్న అక్కసతో నన్ను విధుల నుంచి తొలిగించారని తెలిపారు. తమపై నిరాధార కేసులు నమోదు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## వాల్మీకిజయంతికి ప్రభుత్వ సెలువుదినంగా ప్రకటించాలి

**మదనపల్లె, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**




వాల్మీకి జయంతి రోజున ప్రభుత్వ సెలువు ప్రకటించాలని విఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పొదల నరసింహులు డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 17న వాల్మీకి జయంతి జరుపుకొంటామని అదే రోజున ప్రభుత్వ సెలువు దినంగా ప్రకటించాలన్నారు. అంతేకాకుండా ఎస్టి జాబితాలో వాల్మీకులను చేరుస్తూ ప్రభుత్వం ప్రకటన జారీచేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా పోస్టర్లను విడుదల చేశారు.

## జై..భోలో గణేష్ మహరాజ్‌కే జై అంటూ నిమర్జనం

**రామసముద్రం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**



మండలంలోని గణపతి నిమర్జనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జై భోలో గణేష్ మహరాజ్‌కు జై అంటూ నిమర్జనం చిన్నారులు, పెద్దలు కేరింతలతో నిమర్జనాలు చేశారు. మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది. వినాయక చవితి పండగ అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగువ హరిజనవాడ, చింతలవీధుల్లో అంగరంగ వైభవంగా బోజ్జగణపయ్యకు నిమజ్జనం జరిగింది. వినాయకుని నిమజ్జనంలో ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి పోలీస్‌బందోబస్తు నిర్వహించారు. చెరువులో వినాయకుని నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది. అంబేద్కర్ సర్కిల్‌లో బాణసంచాపేల్చుతూ సాగింది. నిమజ్జనం సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. వినాయకస్వామి కేరళ వాయిద్యాల మద్య గొప్ప ఊరేగింపు యువకులు మహిళలు, రంగులు చల్లుకొని సంతోషంగా వినాయకుని నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ గట్టిబందోబస్తు నిర్వహించారు. అనంతరం చెరువుల వద్దకు తీసుకెళ్లి వినాయక విగ్రహాలు నిమజ్జనం చేశారు.

## మదనపల్లెలో ఎక్సైజ్ అధికారుల సంబరాలు

**మదనపల్లె, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**



సెబ్‌ను రద్దు చేసి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో ప్రభుత్వం విలీనం చేసింది. దీంతో మదనపల్లెలో ఎక్సైజ్ అధికారులు ఆదివారం సంబరాలు జరుపుకొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సిఐ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. ఎక్సైజ్ ద్వారా ప్రభుత్వానికి రాబడిని పెంచుతామని చెప్పారు.

# వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

**గాలివీడు, సెప్టెంబర్ 15(ప్రభాతవార్త):**



వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని ఈ బిల్లుపై కేంద్ర వైఖరి మారే వరకు పోరాటం కొనసాగిస్తామని ముస్లిం మతపెద్దలు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణంలో వక్ఫ్ బోర్డు రాజ్యాంగ సవరణ మీద మండల ముస్లింలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్ట సవరణల ద్వారా వక్ఫ్ బోర్డు ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కేటాయించి ముస్లిం ఆస్తులను అన్యాక్రాంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. ముస్లింల మనోభావాలు దెబ్బతీసే ఇటువంటి చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క ముస్లిం సహోదరుడు ఈ విషయంపై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టే విధంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇటువంటి చర్యలు తక్షణమే మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లెలో భూ భకాసురుడు

**సిద్దవటం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:**



సిద్దవటం మండలం ఉప్పరపల్లె గ్రామ పంచాయతీ పెద్దపల్లి రెవెన్యూ కడప చెన్నై రహదారి రైల్వే ట్రాక్ సమీపాన ప్రభుత్వ భూమి సర్వే నెంబరు 936/ఎ స్థలంలో దాదాపు రూ.లక్షలు విలువ చేసే 10 సెంట్ల భూమి జేసీబీ యంత్రంతో చదును చేసి అక్కడ ఉన్న పురాతనమైన ఎల్లమ్మ గుడిని విచ్చలవిడిగా ధ్వంసం చేశారు. గతంలో రెవెన్యూ శాఖ వారు హెచ్చరిక బోర్డు కూడా కొల్లగొట్టారు. మండల పరిధిలో ప్రభుత్వ భూమి ఎక్కడ ఖాళీగా ఉంటే అక్కడ భూ భకాసురులు ప్రత్యక్షమవుతున్నారు. ఇంటి దొంగలను ఈశ్వరుడు కూడా పట్టలేనట్లుగా రెవెన్యూ శాఖలో పనిచేసే ఉద్యోగుల హస్తం లేనిదే ఇవన్నీ జరుగుతాయా అంటూ ఆ ప్రాంత వాసులు గుసగుసలాడుతున్నారు. ఈ సంఘటనపై వీఆర్వో ప్రభాకర్‌రెడ్డి వివరణ కోరగా జేసీబీ యంత్రాలతో పనిచేస్తుంటే కొంత మంది సమాచారం ఇచ్చారని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా పనులు నిలుపుదల చేశామని ఎవరైనా కూడా ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం చేస్తే చర్యలు హెచ్చరించారు.

## భాజా భజంత్రీల మధ్య వరసిద్ధి వినాయకుడు నిమజ్జనం



**సిద్దవటం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిద్దవటం గాండ్లపాలెంలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా 18వ వార్షికోత్సవం వినాయక చవితి వేడుకలు ఆదివారంతో ముగిశాయి 9 రోజులు వివిధ రకాల పూజలు అందుకున్న వరసిద్ధి వినాయకుడు మేళ తాళాలతో గ్రామోత్సవం పురవీధిలో వైభవంగా జరిగింది. నెల్లూరు జిల్లా కోలాటం శ్రీవెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూలు విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. స్వామి వారి లడ్డు వేలం పాటలో శ్రీరామ్ వెంకట కృష్ణయ్య కుటుంబీకులు రూ.32వేలకు లడ్డు ప్రసాదం దక్కించుకున్నారు. ఈ సందర్బంగా ఉత్సవ కమిటీ ట్రస్టు సభ్యుడు వినోద్ మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల్లో భాగంగా సహకరించిన భక్తులకు గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నిమజ్జనానికి వెళ్లేటప్పుడు పిల్లలు ఎవరు రాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని ప్రతి ఏటా ఇలాగే జరగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యామల రాజా మృతి అత్యంత బాధాకరం

**రైల్వేకోడూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**



రైల్వేకోడూరు మండలంలోని ఎస్ కొత్తపల్లి గ్రామానికి చెందిన యామల రాజా(53) ఆకస్మికంగా మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయమని వైసీపీ సీనియర్ నాయకులు పంజం సుకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మృతుడి నివాసానికి వెళ్లిన వైసీపీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పంజం సుకుమార్ రెడ్డి, రైల్వేకోడూరు ఉపసర్పంచ్ తోట శివ సాయిలు మాట్లాడుతూ వైసిపి నాజకీయాలలో యామల రాజా అత్యంత చురుకైన వ్యక్తి అని ముఖ్యంగా కొత్తపల్లిలో వైసిపి బలపడటానికి కారకులు యామల రాజా అని అన్నారు. ఆకస్మికంగా ఆయన మృతి చెందడం బాదాకరమైన విషయమని పార్టీకి చాలా నష్టమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, ప్రసాదరెడ్డి, స్థానిక సర్పంచ్ శైలజ, ఏపీ ఆర్ కండ్రిక ఎంపీటీసీ, వార్డ్ మెంబర్ శ్రీనివాసులు బుడిగుంటపల్లి సూరి వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## కన్నె గుంటలో ఉచిత వైద్య శిబిరం

**రైల్వేకోడూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**



రైల్వేకోడూరు మండలంలోని కే బుడిగుంటపల్లి పంచాయతీ కన్నె గుంటలో అయ్యప్ప స్వామి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని సీనియర్ జర్నలిస్టు సుదర్శన్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా గిరిజన గ్రామాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని గిరిజనులు అటవీ ప్రాంతంలో ఉన్న నేపథ్యంలో వారికి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మణికంఠ, హారిక జ్యోతి, సుస్మిత జ్యోతి తదితరులు పాల్గొని ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమానికి దాదాపు 50 మందికి పైగా ఉచిత వైద్య సేవలను పొందారు.

## భక్తిశ్రద్ధలతో మహ్మద్ ప్రవక్త జ్ఞాపికలకు గంధోత్సవం

**జమ్మలమడుగు, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:**



ఈనెల 16వ తేదీ సోమవారం మిలాదున్నబీ పండగ రోజున మహ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్బంగా ఆదివారం సాయంత్రం పట్టణంలోని జామియా మసీదులో మహ్మద్ ప్రవక్త పవిత్ర జ్ఞాపికలకు జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి భక్తులతో కలిసి ఎంతో భక్తిశ్రద్ధలతో గంధోత్సవం నిర్వహించారు. ఈ సందర్బంగా పీఠాధిపతి మహ్మద్ ప్రవక్త యొక్క పవిత్ర జ్ఞాపికలకు గంధోత్సవం నిర్వహించి ప్రత్యేక ఫాతెహా నిర్వహించారు. అనంతరం గురువులు, పకీర్లు ముస్లీం సోదరులు చిన్నారులు ప్రతి ఒక్కరూ ప్రవక్త జ్ఞాపికలకు భక్తిశ్రద్ధలతో గంధోత్సవం నిర్వహించారు. అంతకు ముందు పీఠాధిపతి ఇంటిలో పకీర్ల మేళ తాళాలతో మమహ్మద్ ప్రవక్త పై కీర్తనలు ఆలపిస్తూ గొప్ప మేళా నిర్వహించారు. గంధోత్సవం తరువాత ముస్లిం సోదర సోదరీమణులు తాము జీవిత కాలంలో చేసిన తప్పులు మన్నించి సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. గంధోత్సవం అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గురువులు సయ్యద్ షా అసద్ పాషా ఖాద్రి, పీఠాధిపతి సోదరులు, కుటుంబీకులు, ముస్లిం సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి చొరవతో త్రాగునీరు,రోడ్లు ఏర్పాటు చేస్తాం



లక్కిరెడ్డిపల్లె,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె మండలం చాలా ఎనుకబడిన మండలం ఇక్కడ గత ప్రభుత్వాలు ఎలాంటి అభివృద్ధి చేయడం లేదని మూడు 4 నెలల్లో మండలంలో రోడ్డు, రవాణ, క్రీడలశాఖ మంత్రి ఆదేశాల మేరకు త్రాగునీరు గ్రామాలకు రోడ్ల ఏర్పాటు చేస్తామని మంత్రి సోదరుడు,నియోజకవర్గ తెదేపా నాయకుడు మండిపల్లె లక్ష్మీప్రసాద రెడ్డి పేర్కొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లె మండలంలో త్రాగునీరు సమస్య తీవ్రంగా ఉందని 3 కోట్ల రూపాయలతో తొందర్లో త్రాగునీరు సమస్యల మంత్రి పరిష్కరిస్తారని ఆయన తెలిపారు. డిసంబర్ నెలలోపు ప్రతి పల్లె రోడ్డు ఏర్పాటు చేస్తా లక్కిరెడ్డిపల్లె ఆర్టీసీ బస్టాండ్‌కు బస్సులు వచ్చేటట్లు డిఎంతో మాట్లాడమని లక్కిరెడ్డిపల్లె మండలాన్ని అన్ని విదాల అభివృద్ధి చేస్తాం. ఈ కార్యక్రమంలో మండల యువనాయకుడు మాజీ ఎంపిటిసి యనమల మధన్మోహన్, డాక్టర్ షఫీనాయక్, గురుస్వామి వెంకటేష్ యాదవ్, కావలి ఆంజనేయులు, చెల్లు శ్రీనివాసులు, జేకే జయచంద్రారెడ్డి, అంజాద్బాషా, వెంకటేశ్వరులు, చంద్ర యాదవ్, సునీల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మకు బోనాలు

పోరుమామిళ్ల రూరల్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :



పట్టణంలోని రెడ్డి నగర్‌లో వెలసిన పోలేరమ్మ అంకాలమ్మకు ఆదివారం రెడ్డి నగర్ కోదండ రామస్వామి మొదటి వార్షికోత్సవం సందర్భంగా 10వ తేది అత్యంత వైభవంగా కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చాపాటి నారాయణరెడ్డి దంపతులు పాలొకొలను రామసుబ్బారెడ్డి దంపతులు, కార్ల బాలుడు, సిద్దమూర్తి రాజారెడ్డి, పాలకొలను రమణారెడ్డి దంపతులతో పాటు రిటైర్డ్ ఎస్ఐ గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

కాశినాయన, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :



వైసీపీ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా తాను ఎప్పుడూ ముందుంటానని ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గంగనపల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు, ఎమ్మెల్సీ మిత్రుడు పెద్ద వెంకట రెడ్డి, నరసాపురం గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు, అభిమాని వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. వారిని ఎమ్మెల్సీ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆయన ధైర్యం చెప్పారు. అలాగే ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని కావున ఏ కార్యకర్త భయపడనవలసరం లేదన్నారు. ఈయన వెంట నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమనారెడ్డి, జేసీసీ కన్వీనర్ హనుమంతురెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ వెంకటరెడ్డి, సిద్దారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ 2 గా వెంకటరెడ్డి

ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:



త్రీ టౌన్ ఎస్ఐగా కేపీటి వెంకటరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇటీవల నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో పనిచేస్తూ జిల్లా ట్రాన్స్‌ఫర్‌పై కడప జిల్లా ఎస్పీ వద్ద రిపోర్ట్ చేసుకొని కడప జిల్లాకు ఎస్పీ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ వచ్చారు. ఎస్ఐ వెంకట్ రెడ్డి నంద్యాల జిల్లా నందికొట్కూరు మరియు ఆళ్లగడ్డ టౌన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన రిపోర్ట్ చేసుకున్న తర్వాత ప్రొద్దుటూరు బాధ్యతలు చేపట్టిన సంధర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## అన్నమాచార్య యూనివర్సిటీలో ఘనంగా జాతీయ ఇంజనీర్స్ డే



రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:

స్థానిక అన్నమాచార్య యూనివర్సిటీలో ఆదివారం జాతీయ ఇంజనీర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా యూనివర్సిటి రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్.మల్లికార్జున రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణలు మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో స్థిరత్వ ఎదుగుదల ప్రాముఖ్యతను వివరించారు. ఆధునిక సమాజంలో ఇంజనీరింగ్, సాంకేతికత కేంద్ర బిందువుగా మారిందని తెలియజేశారు. ఆర్థికంగా, పర్యావరణ పరంగా, సామాజికంగా స్థిరత్వాన్ని సాధించాలంటే ఇంజనీర్ పాత్ర ముఖ్యమైనదని అన్నారు. ఈ విశయాన్ని రేపటి తరం యువ ఇంజనీర్లు దృష్టిలో పెట్టుకొని ఆ మార్గంలో పురోగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీన్, డాక్టర్ ఎం.సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఇంజనీర్ తయారు చేసే యంత్రాలు స్థిరంగా, ఎక్కువ కాలంగా మన్నికగా పనిచేసేటట్లు ఉండాలని విధ్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మెన్ చొప్పా ఎల్లారెడ్డి, ఐఈఐ కన్వీనర్ డాక్టర్ పి.వి సంజీవకుమార్, సీఆర్ఓ డాక్టర్ ఎన్.కిషోర్‌కుమార్, డీన్స్, వివిధ విభాగాధిపతులు, సైట్ ఇంజనీర్ రామసుబ్బారెడ్డి, విధ్యార్థులు పాల్గొన్నారు.

## రాజంపేట డిపో నుంచి రద్దు చేసిన బస్ సర్వీసులను పునరుద్దరించాలి

### మంత్రి “మండిపల్లి” కు నాగోతు లేఖ

రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:

రాజంపేట డిపో నుండి వివిధ ప్రాంతాలకు గతంలో వెల్లే బస్సులను తిరిగి పునరుద్దరించాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కోరారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో రాజంపేట-శ్రీశైలం, రాజంపేట -హైదరాబాద్, రాజంపేట-చెన్నై, రాజంపేట- పెంచలకోణ, అన్నమయ్య జన్మస్థలం తాళ్లపాక, రాజంపేట-తిరుమల బస్సులను రద్దు చేశారని ఆయన పేర్కొన్నారు. ప్రయాణీకులకు ఎంతో సౌలభ్యంగా ఉన్న ఈ బస్సులను పునరుద్దరించాలని కోరారు. వివిధ ప్రాంతాల నుంచి రాజంపేటకు విధ్యార్థులు వస్తుంటారని వారికి నిలువ నీడ లేదని ఆయన పేర్కొన్నారు. రాజంపేటకు ఒక మంచి బస్టాండ్ కూడ నిర్మించాలని కోరారు.

## అనారోగ్యంతో మాజీ ఎంపీపీ మృతి

దువ్వూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరుకు చెందిన మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు జర్రి నడిపి ఓబయ్య(75) ఆదివారం నాడు ఆనారోగ్యంతో మృతి చెందాడు. గత కొద్ది కాలంగా నడిపి ఓబయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల కోలుకున్నాడు. అయితే శనివారం అనారోగ్య సమస్యలు రావడంతో ఆస్పత్రికి వెల్లి చికిత్సలు చేయించుకున్న ఫలితం లేదు. దీంతో ఆదివారం మరణించాడు. మాజీ ఎంపీపీ నడిపి ఓబయ్య మృతి చెందడంతో మండలంలోని వివిధ పార్టీల నాయకులు ఆయన కటుంబ సభ్యులను పరామర్శించారు.

### కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం

## వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు

యర్రగుంట్ల, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఐ(ఎం) అఖిల భారత కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం సిపిఎం పార్టీకి వామపక్ష ప్రజాంతంత్ర ఉద్యమానికి తీరని లోటని సిపిఎం పార్టీ నాయకులు విపి బయన్న అన్వేష్, సిపిఐ నాయకులు ఓబుల్ రెడ్డి, రామ్మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, ఓబయ్య, ఆర్టిపిపి కార్మిక నాయకులు వెన్నపూస సుబ్బిరెడ్డి, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు జిసి కుళాయి రెడ్డి, మాల మహానాడు నాయకులు రాజు, అంబేద్కర్ ఫోరం నాయకులు సుభాష్, మైనార్టీ నాయకులు హుస్సేన్ బాష అన్నారు. ఆదివారం ఉదయం యర్రగుంట్ల నాలుగు రోడ్ల కూడలిలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి గారు ఢిల్లీలోని ఎయిమ్స్‌లో 23రోజులుగా చికిత్స తీసుకుంటూ మరణించడం సిపిఎం పార్టీకి వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాన్ని పూడ్చలేని లోటు ఏర్పడిందని తెలిపారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి మరణానికి యర్రగుంట్ల మండల అఖిలపక్ష పార్టీలు ప్రజాసంఘాలు ఘన నివాళులు లాల్ సలామ్‌లో సెల్యూట్ తెలుపుతున్నది. మత తత్వాన్ని పార్లమెంట్‌లో ధీటుగా ఎదుర్కొన్న ఏచూరి భారతదేశ ప్రజాస్వామ్యం లౌకిక గణతంత్ర సోషలిస్ట్ రాజ్యాంగాన్ని కాపాడడానికి ఆయన అహర్నిషలు కృషి చేశారని వారు కొనిఆడారు. భారతదేశంలో కార్పొరేట్ల దోపిడికి సహకరిస్తున్న ప్రభుత్వాల విధానాలను ఎప్పటికప్పుడు చట్టసభల్లో మరియు బయట ఆయన గొంతు వినిపిస్తూ ప్రజలను చైతన్యవంతం చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తూ మార్క్సిస్ట్ మేధావిగా గుర్తింపు పొందాలని, అలాంటి వ్యక్తిని ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకొని పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న కరెంట్ స్థంబాలు

యర్రగుంట్ల, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:



యర్రగుంట్ల మండల పరిధిలోని తిప్పలూరు సమీపంలో ఉన్న సాయిబాబా గుడి వెనకాల గల పొలాలలో సిక్స్‌లైన్ గ్రీన్ ఫీల్డ్ హైవేకు అతి సమీపంలో సర్వే నెంబర్ 93పొలంలో కరెంట్ స్థంబాలు ఒరిగి మనుషులు చేతులు ఎత్తితే తగిలే ప్రమాదం చోటు చేసుకునే అవకాశాలు లేక పోలేదు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రైతులు పొలాల పనులలో బిజీగా ఉన్న సమయాలలో ఎటువంటి ప్రమాదమైనా చోటు చేసుకుంటే తీర్చలేని లోటు జరగవచ్చు. కావున ఎటువంటి ప్రాణ నష్టం జరగకముందే ఉన్నత అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాల్సిందిగా రైతులు కోరుతున్నారు.

### వరద బాధితులకు అండగా

## వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర సమితి

యర్రగుంట్ల, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:



విజయవాడ వరద బాధితులకు సహాయార్థం వస్తు సామాగ్రితో విజయవాడకు బయలుదేరిన ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య, కడప జిల్లా అధ్యక్షుడు కోడూరు పుల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మి నారాయణ, బడుగు రవికుమార్ తదితరులు విజయవాడకు చేరుకొని రెండు రోజుల పాటు అక్కడే ఉండి వరదకు గురైన అజిత్ సింగ్ నగర్, రాజు కాలనీ, బుడమేరు వాగు మొదలగు పరిసర ప్రాంతాలను శనివారం పరిశీలించి బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించారు. అనంతరం వారికి నిత్యవసర సరుకుల కిట్, సోలాపూర్ దుప్పటి, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర సమితి నేతలు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ప్రజలకు మేలు జరగాలన్నదే వైసిపి అంతిమ లక్ష్యం

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:



రాష్ట్రంలో అన్ని రకాలుగా ప్రజలకు మేలు జరగాలన్నదే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అంతిమ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వైఎంఆర్ కాలనీలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబుకు అధికారం కట్టబెట్టి వెలుగునిస్తే చంద్రబాబు ప్రజలకు చీకటిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విధ్యార్థులకు ప్రభుత్వ విద్యా విధానం ద్వారా మరొక నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 100ఏళ్లలో 37 మెడికల్ కాలేజీలు ఉంటే జగన్ పాలనలో 17కాలేజీలకు శ్రీకారం చుట్టారని వివరించారు. ఎన్నికల్లో మాకు అన్యాయం జరిగినా ప్రజలకు మేలు జరగాలన్నదే తమ ఆలోచన అన్నారు. వైసీపీ ప్రభుత్వ విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి పెద్దపీట వేసింది అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో రాష్ట్రంలోని విద్యా విధానానికి చీకటి రోజులు మొదలయ్యాయని దుయ్యబట్టారు. మెడికల్ కాలేజ్ గురించి మనకు అన్యాయం జరుగుతోంది అని వారం నుంచి పత్రికల్లో కథనాలు వస్తున్నాయని అన్నారు. సీఎం చంద్రబాబు తమ రాష్ట్రానికి మెడికల్ కాలేజీలు వద్దని సీట్లు కూడ అవసరం లేదని నేషనల్ మెడికల్ కౌన్సిల్‌కు లేఖ రాయడం మెడిసిన్ విధ్యార్థులకు నష్టం చేకూరుతుందన్నారు. జగన్ పాలనలో కాలేజీలు నిర్మించిన వాటి నిర్వహణ చేసే పరిస్థితి లేదని 18మెడికల్ సీట్లను కోల్పోయే విధంగా చంద్రబాబు దుర్మార్గం అన్నారు. ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసేందుకు ప్రజలంతా మాతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, కౌన్సిలర్లు వరికూటి ఓబుల్‌రెడ్డి, పిట్టా బాలాజి, గుర్రం లావణ్య, గరిశపాటి లక్ష్మిదేవి, మన్నె సత్యం, అనిల్, నాయకులు ద్వార్శల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కళా భూషణ్ అవార్డు అందుకున్న కళాకారుడు కంభం పామిలేటి

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరుకు చెందిన శ్రీ చౌడేశ్వరి ఆర్ట్స్ అసోసియేషన్ కళా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, కళాకారులు కంభం పామిలేటికి ఆదివారం బళ్లారి కల్చరల్ ఆక్టివిటీస్ అసోసియేషన్ వారు 52వ వార్శికోత్సవం సంధర్భంగా బళ్లారిలోని బసవ రాజేశ్వరి పబ్లిక్ స్కూల్ ఆడిటోరియంలో గత 42 సంవత్సరములుగా జానపద రంగంలో నాటక రంగంలో చేస్తున్న కృషిని గుర్తించి సంస్థ వారు కళా భూషన్ అవార్డును బహుకరించారు. సంస్థ అధ్యక్షులు సీలా బ్రహ్మయ్య బళ్లారి గురుపీఠం అధిపతులు గురువుగారైన కళ్యాణ స్వామి వారు ఈ “కళా భూషన్” అవార్డును వారి చేతులు మీదుగా బహుకరించారు. ఈ సంధర్భంగా కంభం పామిలేటి మాట్లాడుతూ బళ్లారి కల్చరల్ యాక్టివిటీస్ అసోసియేషన్ వారు కళాకారులను గుర్తించి సత్కరించడం అభినందనీయం అన్నారు.

## పెద్దమ్మ గుడి గదులను తొలగించొద్దంటూ ఎమ్మార్పీఎస్ నాయకుల దీక్ష

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు పట్టణంలోని స్థానిక నూతన కూరగాయల మార్కెట్ సమీపంలో ఉన్న పెద్దమ్మ గుడికి చెందిన గదులను తొలగించొద్దంటూ ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మ గుడి గదులను తొలగించడానికి మున్సిపల్ అధికారులు జారీ చేసిన ఆదేశాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. దళితుడినైన తన ఆధ్వర్యంలో పెద్దమ్మ గుడిని నిర్మించామని తెలిపారు. ప్రతి సంవత్సరం పెద్దమ్మ గుడి పేరుతో పేదలకు అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. కానీ మున్సిపల్ అధికారులు పెద్దమ్మ గుడికి సంబంధించిన గదులను తొలగించేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు తమకు తెలిసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపల్ అధికారులు గదులను తొలగించే ఆదేశాలను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పట్టణంలో బంగారు అంగళ్ల రోడ్డులో గతంలో ఆర్టీసి బస్సులు తిరిగేవాడి కానీ ఆక్రమణలకు గురై ద్విచక్ర వాహణాలు కూడ పోయే పరిస్థితి లేదని అలాంటివి పట్టణంలో ఎన్నో ఉన్నాయని వాటిని తొలగించే ప్రయత్నం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కేవలం పెద్దమ్మ గుడిని దళితుడు నిర్మించాడని కారణంతోనే ఉనికి సంబంధించిన గదులను తొలగించేందుకు ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు. ప్రతి రోజు వందలాది మంది భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహిస్తున్నారు. అలాంటి గుడికి సంబంధించిన గదులను తొలగించే ప్రయత్నం చేయడం తగదు అన్నారు. వెంటనే అలాంటి ఆదేశాలను విరమించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహ స్వామి, రాజేశ్వరి, మద్దిలేటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వెంటనే జీతాలు ఇవ్వండి

మదనపల్లె, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :




ప్రభుత్వం అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లించాలని ఏఐటియుసి నాయకులు ఆదివారం నిరసన తెలిపారు. మదనపల్లె ప్రభుత్వ సర్వజన బోధనా ఆసుపత్రి ఎదుట జీడిఏలు కళ్ళు మూసుకొని ఆందోళన చేపట్టి నిరసన తెలిపారు. ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ మాట్లాడుతూ అవుట్‌సోర్సింగ్ కార్మికులకు ఏడాదన్నర కాలంగా ప్రభుత్వం జీతాలు ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయిస్తోందని తప్పు బట్టారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే జీతాలు ఇవ్వాలన్నారు.

## కోలాహాలంగా త్యాగరాజవీధిలో గణేషుని నిమర్జనం

మదనపల్లె, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని త్యాగరాజవీధిలో ఆదివారం గణేష్ నిమర్జన ఊరేగింపు కోలాహాలంగా జరిగింది. ఆర్‌కె.రామక్రిష్ణ ఆధ్వర్యంలో గణేష్ నిమర్జన ఊరేగింపు వైభవంగా సాగింది. తొలుత గణేష్ విగ్రహం వద్ద పూజలు నిర్వహించి ఉట్టుకొట్టే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని వేలంపాట పాడారు. ముందుగా రామక్రిష్ణ పూజలు చేసి ప్రారంభించారు. తదనంత వినాయక నిమర్జన ఊరేగింకు వెళ్లారు. భళ్ళారిడ్రమ్స్, మహిళల చెక్కభజనలతో కోలాహాలంగా ఊరేగింపు జరిగింది. పిల్లలు, పెద్దలు ఊరేగింపులో పాల్గొన్నారు. త్యాగరాజవీధి దద్దరిల్లేలా జై బోలో గణేష్ అంటూ నినాదాలు చేశారు.

## కూటమి కార్యకర్తలతో సమావేశం

పీలేరు, సెప్టెంబరు 15 ప్రభాతవార్తః



తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి సతీమణి నల్లారి తనూజారెడ్డి పలు సమస్యలపై స్పందించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో కూటమి కార్యకర్తలు, మహిళలతో సమావేశమైయ్యారు. కాలనీల్లో తాగునీటి సమస్యలతో పాటు మహిళల పెన్షన్‌లు ఇంటి స్థలాలు పలు సమస్యలపై అర్జీలు అందజేశారు. తనూజారెడ్డి పలు సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలించి కొన్ని సమస్యలు పరిష్కారమార్గం చూపించి మరెన్ని సమస్యలకు అధికారుల దష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలుమహిళలు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

పీలేరు, సెప్టెంబరు 15 ప్రభాతవార్తః



నియోజకవర్గంలోని గుర్రంకొండ మండలం తరిగొండ గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామిని ఆదివారం తెదేపా జాతీయ ప్రదాన కార్యదర్శి పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, నల్లారి తనూజారెడ్డి దంపతులిద్దరూ స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయ రీత్యా స్వామివారికి శేషవస్త్రాలు సమర్పించి ఆలయ పండితులు ప్రత్యేక పూజలుతో చేసి అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి అభిషేకం చేయించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బంగారు పతకాన్ని సాధించిన శ్రీసాయి హైస్కూలు విద్యార్థిని సువర్ణ

సిద్ధవటం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:



సిద్ధవటం శ్రీ సాయి హైస్కూలు విద్యార్థిని సువర్ణ వైఎస్ఆర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మరియు టెంపుల్ స్పోర్ట్స్ అకాడమి వారి సహకారంతో ఆదివారం కడప మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో సిద్ధవటం శ్రీ సాయి హైస్కూలు 9వ తరగతి విద్యార్థి సువర్ణ (జ్యోతి గ్రామం) బంగారు పతకాన్ని సాధించినట్లు కరస్పాండెంట్ పోలు వెంకట సుబ్బయ్య హర్షం వ్యక్తం చేశారు. కరాటే మాస్టర్ కృష్ణ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకున్నారని తెలిపారు. తైక్వాండో జిల్లా అధ్యక్షులు విజయభాస్కర్, ఆర్గనైజర్ వంశీకృష్ణల చేతుల మీదుగా బంగారు పతకాన్ని మా విద్యార్థినీ అందుకున్నారని పోటీలో పాల్గొన్న విద్యార్థులను ప్రిన్సిపల్ రేవతిదేవి, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం

చిన్నమండెం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :



చిన్నమండెం మండలంలోని వినాయక చవితి సందర్భంగా తొమ్మిదవరోజు వినాయక నిమజ్జనాలు అంగరంగా వైభవంగా జరిగాయి. చిన్నమండెం గ్రామం బలిజపల్లినందు నిమజ్జనం సందర్భంగా లడ్డు వేలం వేయగా దూల రాజేంద్రప్రసాద్ లక్ష రూపాయలు పాట పాడి లడ్డును దక్కించుకున్నారు. అలాగే స్వామివారి బొడ్డు వద్ద ఉంచిన వెండి బిళ్లను రూ. 19000 పాట పాడి తంగాల రత్నమయ్య దక్కించుకున్నారు. పండుగ తొమ్మిదవరోజు కావడంతో వైభవంగా కోలాటాలతో, బాణ సంచాలతో కన్నుల పండుగగా వినాయక నిమజ్జనాల కార్యక్రమం జరిగాయి.

## మానవతా స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో...

చిన్నమండెం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :



చిన్నమండెం మానవతా స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర)లో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం రాయచోటిలోని వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి వారిచే ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగింది. వైద్యులు జనరల్ ఫిజిషియన్ జానకిరామ్ సుమారు 80 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయగా, డాక్టర్ స్వాతిరెడ్డి చిన్న పిల్లలకు సుమారు 40 మందికి వైద్య పరీక్షలు చేశారు. అలాగే డాక్టర్ ఎం. హరిశ్రీ 30 మందికి దంత పరీక్షలు చేశారు. డాక్టర్ శ్రీభువనేశ్వరి స్త్రీలకు 35 మందికి వైద్య పరీక్షలు చేశారు. వైద్య పరీక్షల అనంతరం రోగులకు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి ఎండి డాక్టర్ టిజీ వెంకటేశ్వరరెడ్డికి మానవతా చైర్మన్ జయచంద్రారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లం రెడ్డిప్పరెడ్డి, మల్లూరు సర్పంచ్ దేవపట్ల నజీర్‌బాష, ఎం. గోపాలకృష్ణమూర్తి, ఎంప ప్రసాద్, పెద్దిరెడ్డి, చిన్న కృష్ణారెడ్డి, కెవి రమణా, వట్టం శేఖర్‌రెడ్డి, సిద్దయ్య, నారాయణప్ప, చిన్నమండెం మానవతా సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జనం

లక్కిరెడ్డిపల్లె,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త:



వినాయక చవితి సురస్కరించుకొని మండలంలో వాడవాడలా వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసి 9 రోజుల పాటు వినాయకునికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఆదివారం గద్దగుండ్లరాచపల్లె, లక్కిరెడ్డిపల్లె, మూడురోడ్ల కూడలి, గంగనపల్లె, గుడ్లవారిపల్లె, రెడ్డివారిపల్లె, గల్లావాండ్లపల్లె, గ్రామాలల్లో వినాయకుని నిమజ్జనం నిర్వహించారు. గద్దగుండ్లరాచపల్లె విగ్రహం వద్ద 35 కిలోల లడ్డు వేలం పాట 26 వేలు వెంకటసాయియాదవ్, బెల్లపుచెరుకులు 5516 పృద్విరాజు, దక్కించుకున్నారు. అలాగే లక్కిరెడ్డిపల్లె మూడురోడ్ల కూడలి విగ్రహం వద్ద లక్ష రూపాయలు లల్లూ యాదవ్ దక్కించుకున్నారు. విగ్రహదాతలకు వినాయకుని విగ్రహ కమిటి సభ్యులు గురుస్వామి వెంకటరమణ, టైపిస్టు వెంకటరమణ, సాంమలు. హరి, చెన్న క్రిష్ణయ్య, న్యాయవాది ఎంఎల్ రామచంద్రారెడ్డి. విజయభాస్కర్, బసయ్య, యువకులు పాల్గొని అన్నదాన కార్యకర్తలు ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, పలువురు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు రాత్రి వేలల్లో హరికథలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.